విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కొడాలి నాని దృష్టికి సమస్యలు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని స్వగృహంలో నియోజవర్గనికి చెందిన పలు సమస్యలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) సోమవారం తెలిపారు. ప్రజలనుండి సమస్యలు తెలుసున్న ఎమ్మెల్యే కొడాలి నాని అధికారులతో ఫోనులో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. కూచిపూడి కళా పేటలోఎం .పి .ఏ. విద్యార్థులకు ప్రారంభమైన పరీక్షలు.

కొనసాగుతున్న ప్రాక్టికల్ పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 14వ తారీకు వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు జరిగే ప్రాక్టికల్ పరీక్షల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం జనరల్, వృత్తి విద్య కోర్సు విద్యార్థులు వందమందికి పైగా హాజరైయ్యారు. జనరల్ కోర్స్ లో రెండవ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు, వృత్తి విద్యా కోర్సులలో రెండు సంవత్సరాలు విద్యార్థులకు ఈ పరీక్షలు చీఫ్ సూపరెండెంటుగా వ్యవహరిస్తున్నఇన్చార్జిప్రిన్సిపాల్ డి సుధాకర్ పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

పర్వతనేని వర్ధంతి

విశాలాంధ్ర - గుడివాడ : ఎన్‌టిఆర్ స్టేడియం నిర్మాణంలో పర్వతనేని జగన్‌మోహన్‌రావు చేసిన కృషి మర్చిపోలేదని కమిటి మాజీ ఉపాధ్యక్షా, సంయుక్త కార్యదర్శులు పిన్నమనేని సాంబశివరావులు అన్నారు. సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో పర్వతనేని జగన్‌మోహనరావు 19వ వర్ధంతిని పురష్కరించుకుని అయన విగ్రహానిక పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనతరం అయన స్టేడియం నిర్మాణానికి చేసిన కృషిని కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలలో సభ్యులు పర్వతనేని ఆనంద్ , బొగ్గవరపు తిరుపతయ్య, నేరుసు శేషగిరిరావు, చింత రఘుబాబు స్టేడియం మేనేజర్, కోచేలు, సిబ్బంది, పాల్గొన్నారు.

కళాకారుల సమైఖ్య ఆధ్వర్యంలో పాటల పోటీలు

విశాలాంధ్ర - గుడివాడ : కళాకారుల సమాఖ్య గౌరవ అధ్యక్షులు బి.రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం స్థానిక అర్యవైశ్యా కాల్యాణ మండపంలో ఘంటాసాల వెంకటేశ్వరరావు 50వ వర్ధంతిని పురష్కరించుకుని ప్రతేకంగా సంగీత విభావరి నిర్వహించారు. ఈ సంగీత విభావరిలో గుడివాడ, గుంటూరు,, విజయవాడలకు చెందినా పులువురు వీనుల విందేన పాటలను పాడి ప్రజలనను మత్ర ముగ్దలను చేశారు. అనతరం ముఖ్య అతిధులు గూడపాటి భానుప్రసాద్, సురేంద్రబాబు, వంగివరపు నవీన్‌కుమార్, మట్టారాజా, నరహరిశెట్టి ప్రసాద్, వేముల సూరిబాబు, ఏడుకొండలు, జవాజి గంగరాజు, పోకూరి మోహన్‌రావు, నరసింహారావులు బహుమతలను, కాళాకారులకు పించన్లు అందజేశారు. ఈ కార్యాక్రమంలో కళాకారుల సమాఖ్య అధ్యక్షులు విన్నకోట సత్యనారాయణ, సభ్యులు పాత శ్యాము, బి.వి సత్యం, లోయ రాధాకృష్ణ, సాంబశివరావు, మల్లిక్, ప్రకాష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

భక్త రామదాసు జయంతి

విశాలాంధ్ర-గంపలగూడెం: గంపలగూడెం మండలం పెనుగొలను లో సోమవారం షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో రామభక్తుడు, వాగ్గేయకారుడు భక్త రామదాసు (కంచర్ల గోపన్న) జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. భద్రాచలంలో రామాలయం నిర్మించి, దాశరధి శతకము, ఎన్నో రామ సంకీర్తనలు రచించి , ఆనంద భైరవి రాగాన్ని తొలిసారి ఉపయోగించిన వాగ్గేయకారుడు గా రాందాసు చరిత్రలో నిలిచిపోయారని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గింజుపల్లి. శంకరయ్య, వూటుకూరు. యజ్ఞకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని సాగనంపుదాం: కుమార్ రాజా

విశాలాంధ్ర-పెదపారుపూడి: ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి సంసిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని ఆదివారం రాత్రి వెంట్రప్రగడ శివారు పులవర్తి గూడెంలో ఆ పార్టీ నాయకుడు రాచూరి ప్రభుదాస్ గృహములో పల్లెనిద్ర జరిగింది. సోమవారం ఉదయం స్థానిక గ్రామస్తులతో మాటామంతి జరిపిన అనంతరం వెంట్ర ప్రగడ, వింజనంపాడు గ్రామాలలో పల్లెబాట టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి జగన్మోహన్ రెడ్డి ప్రజలపై అధిక భారం మోపి బలహీన వర్గాల నడ్డి విరిచారని అన్నారు. కొద్ది రోజులలో సార్వత్రిక ఎన్నికలు వస్తున్నాందున గ్రామీణ ప్రాంత ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తమ అమూల్యమైన ఓటు ప్రజల కోసం, ప్రగతి కోసం పాటుపడే తెలుగుదేశంకు వేసి ఎంతో అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా మరొకసారి చేయాలని విజ్ఞులైన ప్రజలకు రెండు చేతులు జోడించి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, టీడీపీ మండల మాజీ అధ్యక్షులు సూరపనేని రమణ బాబు, పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సూరపునేని వెంకట సత్యనారాయణ, నాయకులు కూచిపూడి సుబ్బయ్య, జుజ్జువరపు బాజీ, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికే ఆసరా

విశాలాంధ్ర-పమిడిముక్కల: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో మన ముఖ్యమంత్రి జగనన్న అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. సోమవారం వీరంకిలాకు లో మండల స్థాయిలో వైఎస్సార్ ఆసరా నాలుగవ విడత నిధులు లను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చిన ఘనత ఆయనదేనని డ్వాక్రా మహిళలకు రుణమాఫీ కి సంబంధించిన నిధులు ఇప్పటికే మూడు విడతల్లో ఖాతాలో జమ చేశారని నాలగవ ఇడతగా మండలం లో1102 గ్రూపు లకు రూ.10.71 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారని తెలిపారు.గత ప్రభుత్వం చేసింది ఏమి లేకపోయినా ప్రగల్భాలు పలుకుతున్నారని వారిమాటలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలుగు దేశం నాయకులు గ్రామాల్లో మాయమాటలు చెపుతున్నారని నిజం తెలుసుకుని ఓటు వేయండని కోరారు.ఈ కార్యక్రమంలో యంపిపి కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణ కుమారి వైస్ యంపిపి లు కొడమంచిలి మహేష్ గంజాల సీతారామయ్య, యంపిడిఓ కె.వెంకటేశ్వర రావు, ఎ.ఎం.పి. వెంకటేశ్వరరావు అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే 2024 డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే)-2024 రాష్ట్ర కమిటీ డైరీని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి సోమవారం ఆవిష్కరించారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డైరీ ని పరిశీలించిన ఎస్పీ యూనియన్ నాయకులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో సమాచారాన్ని సమకూర్చి డైరీ ని ప్రింట్ చేయించిన రాష్ట్ర నాయకులకు ఎస్పీ అభినందనలు తెలిపారు. అలాగే జిల్లాలో యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జిల్లా నాయకత్వం నిరంతరం కృషి చేయాలని సూచిస్తూ జిల్లా నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్, నియోజకవర్గ అధ్యక్షుడు చలమలశెట్టి రమేష్ బాబు, నాయకులు పి జాషువా, మీ%ఎ%.నాగేశ్వరరావు, వి రమణ, శేష సాయి, రాజేంద్రప్రసాద్, వి రామకృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోనీ పలు ప్రాంతాల్లో పోలీస్ పరంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కన్వీనర్ రమేష్ బాబు ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన ఆయన జర్నలిస్టులకు పోలీసు పరంగా ఎటువంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటానని, పోలీస్ ప్రెస్ స్నేహపూర్వక వాతావరణంలో ముందుకు సాగేలా కృషి చేస్తానని తెలపటం పట్ల యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ బాండ్ల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : ఆకులమనాడ గ్రామంలో సోమవారం బాబు షూరటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెడన నియోజకవర్గం ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో మహిళలకు మహాశక్తిగా పనిచేస్తుంది అని ఆరు గ్యారెంటీలను 2023 మహానాడులో ప్రకటించడం జరిగింది. ఆ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, అలాగే 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున సహకారం అందిస్తామని ,తల్లికి వందనం కార్యక్రమంలో సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆ కుటుంబానికి వస్తుందని ,చదువుకున్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కింద మూడు వేల రూపాయలు నెలకు ఇస్తామని చెప్పడంజరిగింది... ఈ వైసీపీ ప్రభుత్వంలో దగా పడిన, మోసం చేసిన రైతులను ద్రష్టి లో పెట్టుకొని ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థికంగా తోడ్పాటు చేయడానికి, అదేవిధంగా ఈ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉండకూడదని ఉద్దేశంతో నారా లోకేష్ బాబు యువ గళం సభలో గానీ, శంఖారావం సభల్లో గాని నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని చెప్పడం జరిగిందని కాగిత అన్నారు... జనసేన.... తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కలిసి పనిచేసే అవకాశం ఈ రాష్ట్ర ప్రజలు ఇస్తున్నారు అని రేపు రాబోయేది మన ప్రభుత్వం అనికాగిత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, గోపి నాగబాబు, ఆకుల మన్నాడు సర్పంచ్, మొహమ్మద్ రఫీ, ఎజ్జు శివాజీ, ఎన్ ఏ బేగ్, కట్ట మునేశ్వరరావు, కాసగాని శ్రీనివాసరావు, పోతుల రాము,సిరివెళ్ల శ్రీను, జన్ను ప్రసాద్,బత్తిన బుజ్జి, లుక్కా ఏలేష్,మునగాల భాస్కర్, గంజాల గోవర్ధన్, పేరం వెంకటరాజు, అంబటి అయ్యప్ప,బాకీ నాని, మొహమ్మద్ హాఫిజ్, అజీమ్ భాష, కామేశ్వరమ్మ,నందిరాజు,సిరివెళ్ల సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు

సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర-అవనిగడ్డ : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తీసుకువచ్చిన సూపర్ సిక్స్ మానిఫెస్టోతో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. బాబు షురిటీ భవిష్యత్ గ్యారింటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆద్వర్యంలో 5 వ వార్డులో బాబు షురిటీ భవిష్యత్ గ్యారింటీ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. తల్లికి వందనం పేరుతో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒకొక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్ సదుపాయం, ఆడబిడ్డ నిధి నుండి 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు, నిరుద్యోగులకు యువగళం నిధి నుండి నెలకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి, 20 లక్షల మంది యువతకు ఉపాధి, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం, బిసిలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల అండగా ఉంటాం, పేదలను సంపన్నులుగా చేసే పథకాలతో 5 సంవత్సరాల్లో కనీసం రెట్టింపు ఆదాయం చేయడం ఇంటింటికి మంచి నీరు పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత కులాయి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, లుక్కా శ్రీనివాసరావు, బచ్చు రఘునాథ్, మండలి రాంమోహన్‌రావు, యలవర్తి ఆది, అడపా శ్రీను, దాసినేని శ్రీనివాసరావు, రేపల్లె అంకినీడు, మైలా హరిబాబు, గుగ్గిళం శ్యామ్ కుమార్, దాసినేని మురళిల పాల్గొన్నారు.

నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని తీస్తుంది: డీఎస్పీ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసం కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ర్యాలీని ఆయన సోమవారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, మండలంలోని అధికారులు, ఉద్యోగులు,స్థానిక యువత స్వచ్ఛందంగా హెల్మెట్ ధరించి స్థానిక గుడ్లవల్లేరు సెంటర్ నందు హెల్మెట్ ధరిస్తాం..మా ప్రాణాలు కాపడుకుంటాం.ఎదుటి వారి ప్రాణాలను కాడుతాం అని నినాదం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంపై డీఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ మన దేశంలో రోడ్డు ప్రమాదాలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయని గత సంవత్సరంలో లక్ష యాభై ఎనిమిది వేల మందికి పైగా రోడ్డు ప్రమాదాలలో చనిపోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రమాదాల నివారణపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయంలో భాగంగా వచ్చే పది సంవత్సరాలలో 50 శాతం రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణాన్ని తీస్తుందని ప్రజలు కూడా తమకు సహకరించి హెల్మెట్లు ధరించి, రోడ్డు భద్రతను పాటించి, సురక్షితంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుడివాడ సీఐ ఏసుబాబు,గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దారపు శ్రీనివాస్,పంచాయితీ కార్యదర్శులు నరసింహారావు,ఉమామహేశ్వరరావు, సచివాలయ మహిళా పోలీసులు,స్థానిక యువత,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చిరంజీవికి అభినందనలు తెల్పిన సుగుణబాబు

విశాలాంధ్ర - కృత్తివెన్ను: మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా రాష్ట్ర చిరంజీవి ఫాన్స్ ఉపాధ్యక్షులు ఇల్లూరి సూగుణ బాబు చిరంజీవిని కలిసి అభినందనలు తెలియజే శారు. ఆదివారం హైదరాబాదులో చిరంజీవి కార్యా లయం వద్ద మెగాస్టార్‌ని కలిసి అభినందనలు తెలియజేశారు. కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లి గ్రామానికి చెందిన సుగుణబాబు చిరంజీవికి అత్యంత సన్నిహితులు. దేశంలోనే అత్యున్నత పురస్కారం లభించినందుకు రాష్ట్ర ఫాన్స్ తరుపున చిరంజీవికి అభినందనలు తెలియ చేసినట్లు తెలిపారు. మెగాస్టార్ ను ఆదర్శంగా తీసుకుని తాము ఎప్పుడూ సమాజసేవ కార్యక్రమాలు చేస్తూ ఉంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

గోల్డ్ మెడలిస్ట్ జబీన్‌ను అభినందించిన మంత్రి

విశాలాంధ్ర- ఉయ్యూరు: ఓపెన్ బాక్సింగ్ చాంపియన్ షిప్ లో ఉయ్యూరు కు చెందిన అబ్దుల్ ఆఫియా జబీన్ గోల్డ్ మెడల్ సాధించడంతో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామాత్యులు జోగి రమేష్ సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన ఓపెన్ బాక్సింగ్ చాంపియన్ షిప్ లో 35-37 కేజీల విభాగం కింద విజేతగా నిలిచిన జబీన్ కోచ్ సూర్యనారాయణ ను, ఆమె తల్లిదండ్రుల ను శాలువాకప్పి అభినందించారు. ఆసుపత్రి చైర్మన్ జంపాన కొండలరావు కూడా పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించండి

విశాలాంధ్ర-బ్యూరో-మచిలీపట్నం: ప్రజలకు అన్నివేళలా పోలీసులు రక్షణగా ఉండాలని జిల్లా ఎస్పీఅద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, చట్టపరిధిలో విచారణ జరిపి వాటికి అనుగుణంగా త్వరితగతిన పరిష్కారం అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులకు ఎల్లవేళలా కృష్ణా జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుంది.సుదూర ప్రాంతం నుండి అర్జీలు సమర్పించడానికి వచ్చే బాధితులను దృష్టిలో ఉంచుకొని అర్జీదారుల కొరకు మధ్యాహ్నం భోజనం వసతి ఏర్పాటు చేశారు. పోలీస్ కార్యాలయానికి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదు దారుల నుండి ఎస్పీ అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్య యొక్క పూర్వాపరాలను తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులను సత్వరంగా పరిష్కరించ వలసిందిగా తగు ఆదేశాలను జారీ చేసారు. వాటి యొక్క తీవ్రత ఆధారంగా వెంటనే విచారణ జరిపించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టమని ఎస్పీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్పందన కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు వచ్చాయి.

అగ్రిగోల్డ్ బాధితుల న్యాయపోరాట దీక్ష జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మచిలీపట్నం/ బంటుమిల్లి: బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం సుధా బత్తుల మార్క్ అధ్యక్షతన జల్లూరి కృష్ణమూర్తి ఇంటి వద్ద సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో 2017 లో ఆమరణ నిరాహార దీక్షకు వచ్చి మన ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే బాధితులు అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు బాధితులను పూర్తిగా మర్చిపోవడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 15వ తేదీన జరగబోయే అగ్రిగోల్డ్ బాధితుల న్యాయపోరాటం దీక్షలో మండలంలోని బాధితులందరూ పాల్గొని ఈ దీక్షను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామని చెప్పిన ముఖ్యమంత్రి ఆఖరి బడ్జెట్ లో వారికి డబ్బులు కేటాయించలేదని అగ్రిగోల్డ్ బాధితులకు సీఎం అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.గగన్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో అగ్రిగోల్డ్ బాధితులను అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకోనందువల్లే వైయస్సార్సీపి పార్టీకి గంప గుత్తిగా ఓట్లు వేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కనుక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం బాధితులను ఆదుకోవాలని, లేనిపక్షంలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వానికి పట్టిన గతే ఇప్పుడు మీ ప్రభుత్వానికి కూడా ఎదురు అవుతోందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కేసనం వాసు, జల్లూరి శంకర్రావు, కంతేటి సత్యనారాయణ, కడవకొల్లు బాబురావు, సుధా బత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి చెత్త బుట్టలు పంపిణీ

విశాలాంధ్ర, కూచిపూడి: గ్రామాల పరిశుభ్రత లో భాగంగాస్వచ్ఛభారత్.కింద పారిశుద్ధ్య నిర్వహణ కోసం గ్రామాలలోని ప్రతి ఇంటికి డస్ట్ బిన్ ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా పంచాయతీల గ్రేడ్ వన్ కార్యదర్శి ఎం. ఎస్.ఎస్. మూర్తి పర్యవేక్షణలో 5707 డస్ట్ బిన్ లను సర్పంచులు పంపిణీ చేపట్టారు.

మానవత్వపు విలువలు పిల్లలకు బోధించాలి

విశాలాంధ్ర-వీరులపాడు: పాఠశాలల్లో పిల్లలకు పాఠ్యాంశాలతోపాటు మానవత్వపు విలువలు కూడా విధిగా నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. వీరులపాడు గ్రామం లోని శ్రీ వాసిరెడ్డి హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు నేటి తరంలో అడుగంటిపోతున్న మానవత్వపు విలువలపై ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో బోధనచేసే అధ్యాపకులు విధిగా తమ పాఠ్యాంశంతోపాటు మానవత్వపు విలువను పెంపొందించేలా చూసేవారమన్నారు. అంతేకాకుండా విశాలమైన ఆటస్థలం ఉండటం వల్ల పిల్లల్లను మానసికంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంచేందుకు అవకాశం ఉండేదన్నారు. కాలానుగుణంగా ఆటస్థలాలు కనుమరుగవడం వల్ల పిల్లలను మానసిక ఉల్లాసం లోపించినట్లుగా కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. మనం పిల్లలను శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాలను గమనించేలా చేస్తూనే వారిని ఒక పరిమితిలో ఉంచాల్సిన బాధ్యత ఉందన్నారు. డబ్బు సంపాదన తేలికైన పనేనని, అయితే, అది సంపాదించే విధానం ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తాము చదువుకున్న పాఠశాలకు ఇనుప బీరువాను విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు బాలిరెడ్డి, అప్పటి ఉపాధ్యాయులు మల్లెల సూర్య నారాయణ, జీవీ నరసింహారావు, వీ నరసింహారావు, చిప్పల వీర్రాజు, ఉమా శంకర రావుల తోపాటు విద్యార్థులు షేక్ మౌలాలి, బీ బాలాజీ, యు ఉషారాణి, బీవీ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధత గల కమ్యూనిస్టు కృష్ణయ్య

విశాలాంధ్ర-చల్లపల్లి: నిబద్ధతగల కమ్యూనిస్టు హనుమానుల కృష్ణయ్య అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ కొనియాడారు. సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు హనుమానుల కృష్ణయ్య 13 వ వర్ధంతి మండల పరిధిలోని వక్కలగడ్డ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సురేంద్ర నాథ్ బెనర్జీ మాట్లాడుతూ పార్టీ సిద్ధంతాల కోసం కృష్ణయ్య అలుపెరుగనిపోరాటం చేసారన్నారు. గ్రామ స్థాయి లో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసారని కొనియాడారు. గ్రామభివృద్ధి కోసం కామ్రేడ్ మల్లుపెద్ది రామసుబ్బయ్య, రవణ వరపు వెంకటేశ్వరరావు, హనుమానుల వెంకటేశ్వరరావు లతో కలిసి పనిచేసారన్నారు. వక్కలగడ్డ హై స్కూల్ నిర్మాణం లో కృష్ణయ్య పాత్ర ఎనలేనిదని గుర్తు చేశారు. వక్కలగడ్డ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన కృష్ణయ్య భూ పోరాటాల్లో ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు. కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన కాలంలోనే అనేక మంది పేదలకు ప్రభుత్వం భూ పంపిణీ చేసిందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడానికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పనిచేశారని తెలిపారు. నేటి తరం నాయకులు ఆయన చూపిన బాటలో నడవడమే కృష్ణయ్య కు ఇచ్చే నివాళి అని పేర్కొన్నారు. తోలుత పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కామ్రేడ్ హనుమానుల కృష్ణయ్య చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి విప్లవ జోహార్లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నక్కా శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు మలుపెద్ది బోసు, పాలడుగు రత్నబాబు, లంకా నాగమల్లి, హనుమానుల సాయిబాబు, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మల్లు పెద్ది రత్నకుమారి, హనుమానుల రాణి కుమారి, మొక్కల గడ్డ ప్రజానాట్యమండలి కళాకారులు మల్లు పెద్ది రాజా, ఆర్ఎంపి శేషు తదితరులు పాల్గొన్నారు

మహిళల ఆర్థిక పురోభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర-కూచిపూడి: గ్రామాలలో ప్రతి మహిళ ఆర్థిక పురోభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన మొవ్వ శ్రీ మండవకనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో సోమవారం మొవ్వ మండలంలోని 1120 గ్రూపుల లోని 10,968 మంది అక్క చెల్లెమ్మలకు వైయస్సార్ చేయూత ద్వారా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ కింద నాలుగో విడత రూ. 10. 21,40,306ల నమూనా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆనందంగా ఉంటేనే వారి కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని నమ్మిన ముఖ్యమంత్రి మహిళా అభ్యున్నతికి పలు బాటలు వేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన చంద్రబాబు నాయుడుని ఓడించి తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి పీఠం అధిరోహించడానికి ప్రతి ఒక్క మహిళ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం సిహెచ్ ప్రధాన రావు, ఎంపీపీ కొండేటిఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, కృష్ణాజిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ ప్రసాద్,పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, మండల సచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తాగునీరు ఏర్పాటు చేయకుంటే కార్యాలయం ముట్టడిస్తాం : ప్రసాద్

విశాలాంధ్ర - గుడివాడ : గత 2నెలలుగా ఆర్‌టిసి కాలనీ వాసులకు తాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తునర న్నారు. 3రోజుల్లో సమస్యను పరిష్కరిచకపోతే మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని మాజీ మున్సిపల్ పతిపక్షనేత లింగం ప్రసాద్ హెచ్చారించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు చాంబర్‌లో అయనను వార్డు ప్రజలతో కలసిన మాజీ మున్సిపల్ పతిపక్షనేత లింగం ప్రసాద్ విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ ఆర్‌టిసి కాలనీలో ఫ్లేవర్ బిడ్జిని నిర్మించడానికి 2నెలల క్రితం రోడ్డుకు ఇరువైపుల ఉన్న త్రాగునీటి పైపులైన్లును కట్ చేయడం జరిగిందన్నారు. ఫ్లేవర్ బిడ్జి కంట్రాక్టర్ పనులు ప్రారంభించే ముందు పైపులైన్ల తొలగించి వెంటనే వేరు వేరు మార్గల ద్వారా అయిన త్రాగునీటి కన్క్షన్‌లు ఇచ్చిన తర్వాతే పనులు చేయాలన్నారు. ఈ విషయమై డిఇ, ఏఇల దృష్టికి ఎన్ని సార్లు తెలియజేసిన పట్టించుకోలేదన్నారు. 3రోజుల్లో ఆర్‌టిసి కాలనీకి త్రాగునీరు అందించకపోతే మున్సిపల్ కార్యాలయం, ఫ్లేవర్ నిర్మాణ పనులు నిలుపదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు గోపి, దాసరి సుబ్బారావు, ఐనంపూడి బ్రహ్మాజీ, పొట్లూరి రాజా, శ్రీధర్‌ప్రసాద్, గంగధర్, చింతపల్లి లక్ష్మినారాయణ, త్రిపురనేని రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పౌర సత్కారాలు భాధ్యతలు పెంచుతాయి

విశాలాంధ్ర -పమిడిముక్కల: భాధ్యత గల ఉద్యోగులు ఎక్కడ పనిచేసినా వారికి దక్కాల్సిన గౌరవ దక్కుతుందని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు.సోమవారం గురజాడ లో ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా పమిడిముక్కల సి.ఐ.కిషోర్ బాబు, గురజాడ కార్యదర్శి టి.వి.రమణ, మేడూరు కార్యదర్శి కె.స్వామి కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవార్డు లు పొందటంతో వారికి పౌర సత్కారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ అధికారులు సత్తాకలవారైతే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని,గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికారులు సరైన వారు ఉండి ప్రజాప్రతినిధులకు సరైన సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు.అనంతరం సి.ఐ.కిషోర్ బాబు ను టి.వి.రమణ ని, చోరగుడి సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి ని కె.స్వామి ని ఎస్ ఐ కె.శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంపాన వీర వెంకటేశ్వరరావు, తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి సిడిసి చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ గురజాడ వెంకటేశ్వరరావు శౌంతి వెంకటేశ్వరరావు జంపాన పూర్ణిమ సీనియర్ విలేకరి జంపాన రఘు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా అధ్యక్షునిగా ఇమ్మానుయేల్

విశాలాంధ్ర-కంకిపాడు: ఎస్టీయూ కృష్ణాజిల్లా వార్షిక కౌన్సిల్‌లో భాగంగా కంకిపాడులో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షులుగా పి ఇమ్మానుయేల్ (కంకిపాడు), ప్రధాన కార్యదర్శిగా డి చంద్రశేఖర్ (గుడివాడ), ఆర్థిక కార్యదర్శిగా కే మాధవరావు (మొవ్వ) లను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారులు గా వి.భిక్షమయ్య, జోజప్ప వ్యవహరించి నూతన కమిటీ ను ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేంతవరకు ఎస్టీయూ తరపున పోరాడుతానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకుంటానని ఇమ్మానుయేలు అన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను ఎన్నుకొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న తో పాటు, రాష్ట్ర నాయకులు గౌరీ ప్రసాద్, ఎం వి ఎస్ ఎన్ ప్రసాద్, జిల్లాలోని 25 మండలాల నుండి వచ్చిన ఎస్టీయూ సభ్యులు పాల్గొన్నారు.

ట్రక్కు ఆటోని ఢీ కొన్న కారు... ఒకరి మృతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: మచిలీపట్నం -విజయవాడ జాతీయ రహదారిపై విజయవాడ వైపు వెళుతున్న ట్రక్కు ఆటో ని అదే మార్గంలో వస్తున్న కారు బలంగా ఢీ కొనడంతో ఆటో పల్టీలు కొట్టి ఆటో చోదకులు కన్నా పున్నయ్య(52) సంఘటనా స్థలంలోనే మృతి చెందారని పమిడిముక్కల ఎస్ఐ కె.శ్రీనివాస్ తెలిపారు.సోమవారం ఖమ్మం జిల్లా కు చెందిన కుటుంబ సభ్యులు మోపిదేవి లో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో గోపువానిపాలెం ఫ్లై ఓవర్ దగ్గర ముందు వెళ్ళుతున్న ట్రక్కు ఆటో ఎ.పి.16 టిజి 3721 ని వెనుక నుంచి బలంగా ఢీ కొనడంతో లోడుతో వున్న పల్టీలు కొట్టి ఆటో చోదకులు కన్నా పున్నయ్య తలకు బలమైన గాయం కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు వైద్యశాల కు తరలించామని, మృతునిది భవాని పురంమని, కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి ని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

CHANGE OF NAME

I, **CHANDRALA VENKATA SAI DILEEP** (Old Name), S/o Chandarala Hari Rambabu, R/o. D.No. 14/297-A, Railway Station Road, Gudivada-521 301, Krishna Dist., A.P. I, declare that I, have changed my name as **CHANDARALA VENKATA SAI DILEEP** (New Name). Hereafter my name is known and called as **CHANDARALA VENKATA SAI DILEEP.**

పల్స్ మెడికల్ సర్వీసెస్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, హాస్పిటల్స్‌కు సంబంధించిన పరికరాలన్నీ అందుబాటులో ఉండే విధంగా, సేవా దృక్పథంతో పల్స్ మెడికల్ సర్వీసెస్ ప్రారంభించటం సంతోషంగా ఉందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మాచవరం ఆంజనేయ స్వామి గుడి ఎదురు సరాల శెట్టి కార్తీక్, పింగిలి విక్రమ్, వంశి కుందనల ఆధ్వర్యంలో పల్స్ మెడికల్ సర్వీసెస్ నూతనంగా ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ తూర్పు ఇంచార్జ్ దేవినేని అవినాష్, రెండవ డివిజన్ కార్పొరేటర్ అంబడిపూడి నిర్మల కుమారి, డాక్టర్స్ ప్రమోద్ చలసాని, అనిల్ కుమార్, సరాలశెట్టి పాల్గొని నిర్వాహకులకు దీవెనలు, అభినందనలు తెలియజేశారు.

జీవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా గోవిందరాజన్

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రముఖ వైణిక విద్వాంసుడు కెఎస్ గోవింద రాజన్ సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. గుంటూరులోని డాక్టర్ ఎంటికె సంగీత నృత్య పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన విజయవాడలోని ఘంటసాల వేంకటేశ్వరరావు సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మకత సంస్కృతి సమితి ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటేషన్‌పై వచ్చిన ఆయన బాధ్యతలు స్వీకరించి కళాశాల గౌరవాన్ని, ప్రతిష్టను ఇనుమడింప చేస్తూ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు.

హివాగా స్కూల్ ఆఫ్ బ్యూటీ ఈస్థటిక్స్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ప్రస్తుత కాలంలో బ్యూటీషియన్లకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని యాక్టర్, మోడల్ మిస్ మానసా వారణాసి తెలిపారు. చలన చిత్ర మరియు మోడల్ రంగాలకే పరిమితమైన మేకప్ ఇప్పుడు శుభకార్యాలకు కూడా ఉపయోగిస్తున్నారని చెప్పారు. బెంజ్ సర్కిల్ సమీపంలోని మాతా టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హివాగా స్కూల్ ఆఫ్ బ్యూటీ ఈస్థటిక్స్ ప్రారంభమైంది. యాక్టర్ మరియు మోడల్ మిస్ మానసా వారణాసి ముఖ్య అతిథిగా హాజరై ఈ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం బ్యూటీషన్ కోర్సు లు నేర్చుకునే వారి కోసం నిర్మించిన సదుపాయాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడలో ఇటువంటి బ్యూటీషియన్ కోర్సులు నేర్పే హివాగా వంటి సంస్థలు రావడం సంతోషకరమని చెప్పారు. నేటి రోజుల్లో ప్రతి ఒక్కరు బ్యూటీషియన్ వైపు ఆసక్తి చూపిస్తున్నారని ఈ కోర్సులు నేర్చుకోవడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. ఇండియాలో మంచి పేరు పొందిన స్కూల్ హివాగా అని తాను ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రారంభోత్సవంలో ఆదిత్య గ్రూప్ ఇన్స్టిట్యూషన్ ఛైర్మన్ శేషు రెడ్డి, నిర్వాహకులు హరితా రెడ్డి,పాల్గొన్నారు.

15న అఖండ కచ్చపి అష్టమ వార్షికోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ ఉదయం 7.45 నుంచి రాత్రి 9.15 వరకు అఖండ కచ్చపి అష్టమ వార్షికోత్సవం జరుగుతుందని సమితి ప్రధాన కార్యదర్శి సివి రావు తెలిపారు. పొట్లూరి భారతీ కుమారి (విశాఖపట్నం), ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలల సౌజన్యంతో అదే కళాశాల ప్రాంగణంలోని వేదికపై ఉదయం 7 గంటల 45 నిమిషాలకు త్యాగరాజ పంచరత్న కృతులతో ఉత్సవం ప్రారంభమవుతుందని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 40 మంది వైణిక విద్వాంసులు పాల్గొంటారని తెలిపారు.

కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం కళ్ళే లలిత ట్రస్ట్ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి, కళ్ళే జయదుర్గలు, మేఘవాణిలు పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నసమారాధన నిర్వహించి, వారు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 26నెలలు నుండి పేదలు నివసించే ప్రాంతంలలో అన్నసమారాధన కార్యక్రమం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు, ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్, జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వీఎంసీ స్పందనలో 7 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు స్థానిక వీఎంసీ ప్రధాన కార్యాలయంలో శాఖాధిపతులు సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై 7 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. స్పందనలో వచ్చిన ఆయా ఫిర్యాదులను ఆయా శాఖాధికారులు ఖచ్చితంగా పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈ ఎం.ప్రభాకర్‌రావు, ఏవో నరసింహమూర్తి, యూసీడీ పీవో రోహిణి, ఎంఎంహెచ్‌వో డా.బాబు శ్రీనివాస్, అమృత్ పథకం జేడీ లత, ఏసీపీ జగదీష్ పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సమావేశం ఈ నెల 13వ తేది మంగళవారం ఉదయం 10 గంటలకు విజయవాడలో దాసరి నాగభూషణ్ రావు భవన్ జరుగుతుందని, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పె నరసింహారావు, చిలుకూరి వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర సంఘం అధ్యక్షులు . సిహెచ్ కోటేశ్వరరావు, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి దోనేపూడి శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తూముకృష్ణయ్య పాల్గొని మాట్లాడుతారని పేర్కొన్నారు. ఈ సమావేవానికి జిల్లా కమిటీ సభ్యులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మళ్లీ మోదీ అధికారంలోకొస్తే దేశం సర్వనాశనం

అక్కినేని వనజ

విశాలాంధ్ర- నందిగామ: రానున్న ఎన్నికలు దేశానికి ఎంతో కీలకంగా మారనున్నాయని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో నూత నంగా నిర్మించిన సీపీఐ దిమ్మ వద్ద పార్టీపతాకాన్ని ఆవిష్క రించారు. అక్కడనుండి నాయకులు, కార్యకర్తలు పార్టీ పతాకాల చేత బూని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ముందుగా ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నజీర్, శర్మ, ఆలపించిన విప్లవ గేయాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చుండూరి వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో అక్కినేని వనజ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు దేశానికి ఎంతో కీలకంగా మారనున్నాయని అన్నారు. మోదీ ప్రభుత్వం వారికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాలపై కక్షగట్టి పడగొడుతుందని అన్నారు. మోదీ తిరిగి అధికారంలోకి వస్తే దేశం సర్వనాశనం అవుతుందని విమర్శించారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో మోదీ ప్రభుత్వం ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టును అటు మోదీ ఇటు జగన్లు అటకెక్కించారని ఆరోపించారు. రాజకీయ స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను జగన్మోహన్ రెడ్డి తాకట్టు పెడుతున్నారన్నారు. దేశంలో ప్రధాని మోడీ, అమిత్ షాలు ప్రమాదకరమైన వ్యక్తులని ఆరోపించారు. మోదీ ప్రభుత్వ ప్రజాస్వామ్యానికి ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడుస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రాతిపదికగా మోదీ సర్కార్ పాలన చేస్తున్న రాష్ట్రాలను చీల్చటం, చిన్నాభిన్నం చేసి హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టును అటు మోదీ ఇటు జగన్మోహన్ రెడ్డి అటకెక్కించారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. విభజన హామీలు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే ఏకైక సాధనంగా ఉన్న ప్రత్యేక హోదా రాకుండా జగన్ అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి లేకుండా పోలవరం ను నిర్వీర్యం చేయటం దుర్మార్గం అన్నారు. ప్రజలంతా వామపక్షాలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేస్తుందన్నారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు లేవని మహిళలు విద్యార్థులు రైతులు కార్మికులు సమస్యలపై అతలాకుతలం అవుతున్నారని అన్నారు. చంద్రబాబుని జైలు పాలు చేసింది మోదీ అని అలాంటి పార్టీతో బాబు పొత్తుకు సిద్ధం అవ్వడం సరైనది కాదన్నారు. ప్రజా సమ స్యలపై పోరాటాలు చేస్తే కేసులు పెట్టి ఇబ్బందులు గురిచేస్తుంది ఈ ప్రభుత్వం అన్నారు. జగన్,చంద్రబాబు రాష్ట్రాన్ని తాకట్టుపెట్టే యోచ నలో ఉన్నారని అన్నారు. వీరి స్వార్థ ప్రయోజనాల వల్ల పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తున్నారన్నారు. రాష్ట్రం మధిర నియోజకవర్గ రైతు సంఘం నాయకులు శేషగిరిరావు మాట్లాడుతూ పాలకుల విధానాల వల్ల వ్యవసాయం చేయాలంటే రైతులు భయపడే పరిస్థితి దాపురించాయని విమర్శించారు. రైతులు, కూలీలు, కార్మికులు తదితర వర్గాలను ప్రధాని మోడీ దగా చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి కట్టా చామంతి, సహాయ కార్యదర్శి మన్నే హనుమంతరావు, పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య, పల్లె కంటి సురేష్, పల్లెకంటి సులేమాన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): విద్యుత్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే విద్యుత్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని మాట ఇవ్వగా కార్మికు లంతా ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఇప్పటివరకు రెగ్యులర్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికులకు ఇచ్చే వేతనాలలో దేశాన్ని సృష్టించి కొత్త సమస్యలకు తెర లేపారని తెలిపారు. ఉద్యోగులలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జేఎల్ఎం 2ల తో సహా ప్రమాదాలకు గురైతే సరైన సదుపాయం ఆరోగ్యరక్షణ లేదన్నారు. జీవో సెవెన్ రద్దుచేసి 29 24 ప్రకారం వేసనాలు చెల్లించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న డి ఏ లను వెంటనే రిలీజ్ చేయాలని ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతిబంధకాలు సృష్టించకుండా తక్షణమే సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి సుబ్బారెడ్డి, యుఈఈయు రాష్ట్ర అధ్యక్షులు డి సూరి బాబు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ముజఫర్ అహ్మద్, ఎల్ రాజు, పి అనిల్ కుమార్, మోహన్ రావు, సుమిన్, నాయబ్ రసూల్, శ్రీను, సుబ్రహ్మణ్యం, నాగరాజు వివిధ జిల్లాల కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-కంచికచర్ల: పట్టణంలో రూ.1.04 కోట్లతో పూర్తి చేసుకున్న 33 కెవి విద్యుత్తు లైన్ షిఫ్టింగ్‌ను ప్రారంభించిన స్థానిక ఎంపీ కేశినేని నాని, స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీల మేరకు 33 కెవి హై టెన్షన్ వైర్లు ఓడల కాలనీ నివాసాలపై వెళుతుండగా ఆరుగురు ప్రాణాలు పోగొట్టుకున్న విషయం తెలిసి స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు హామీ ఇచ్చిన మేరకు ఆ పారలను పూర్తి చేశారని ఎంపీ కేశినేని నాని అన్నారు. ప్రజల పట్ల నిబద్దలతో బాధ్యతతో ఇచ్చిన మాట నిలబెట్టుకుని కంచికచర్ల అభివృద్ధికి పాటుపడిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ బ్రదర్స్‌ను ఆయన అభినందించారు. మాట కంచికచర్ల పట్టణంలో జిల్లా పరిషత్ నిధులు రూ.30 లక్షలతో అంబేద్కర్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పనులకు శంకుస్థాపన చేశారు.కంచికచర్లలో అరుంధతి కాలనీలో జిల్లా పరిషత్ నిధులు రూ.40 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ మొండితో కరుణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కంచికచర్లలో 33 కె.వి హై టెన్షన్ వైర్ల షిఫ్టింగ్ పనులకు ప్రత్యేక నిధులను మంజూరు చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హై టెన్షన్ విద్యుత్ వైర్ల షిఫ్టింగ్ లో ఎంతగానో శ్రమించిన విద్యుత్ శాఖ సీఎండి,డీఈ, ఏఈ,ఇతర విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు నేటి నుండి పాత వైర్లలో విద్యుత్ సరఫరాను నిలిపివేశాం అతి త్వరలోనే ఆ వైర్లను,స్తంభాలను కూడా తొలగిస్తామన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే కంచికచర్ల పట్టణ అభివృద్ధి త్వరలో కంచికచర్లను మరింత అభివృద్ధి చేస్తాం గత పాలకులకు నేటి పాలకులకు గల వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మలక్ బషీర్, సర్పంచ్ వేల్పులు సునీత, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి,ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, నన్నపనేని నరసింహారావు, కాలవ పెద్దబాబు, అనుమల వాసు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లా అభివృద్ధిలో కార్పొరేట్, ఇతర సంస్థలు సామాజిక బాధ్యత ద్వారా క్రియాశీల భాగస్వామ్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో సీఎస్ఆర్‌పై సోమవారం కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిమెంట్, ఫార్మా, ఇంధన తదితర సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, ఈ సంస్థలు వివిధ ప్రాంతాల్లో విస్తృత ప్రజా ప్రయోజనాలతో ముడిపడిన రంగాల్లో సీఎస్ఆర్ ద్వారా వివిధ సేవలు అందించాయని, మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఇదే స్ఫూర్తిని ముమ్ముందు కొనసాగించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి వివిధ కార్యక్రమాలు ఆమలు చేస్తోందని, ఔత్సాహిక యువతకు కొత్తగా పరిశ్రమల స్థాపనకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ డీడీ సాంబయ్య, సీపీవో శ్రీలత, ఫ్యాక్టరీల ఇనస్పెక్టర్ రాజు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఉప కార్మిక కమిషనర్ ఆశారాణి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలు రూపొందించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణలు దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే ఎం.విష్ణువర్ధన్ అన్నారు. స్థానిక లయోలా కళాశాలలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 11వ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల్లు కేఎస్.లక్ష్మణరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ విద్యార్థుల్లో దాగియున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణలు చేయడం ద్వారా గుర్తింపు పొందేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. సమాజాభివృద్ధి అనేది ఎదో ఒక మంచి ఆలోచన నుంచి ఉద్భవిస్తుందని, విద్యార్థులు సృజనాత్మకమైన ఆలోచనల ద్వారా సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యున్నతమైన ప్రతిభతో ఆవిష్కరణలను రూపొందించటం అభినందనీయమన్నారు. అధునాతన టెక్నాలజీని విద్యార్థులు ఉపయోగించుకునేలా ప్రభుత్వం పయోగశాలలను ఆధునికీకరించిందన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని మరింత పెంచుకుని నూతన ఆవిష్కరణల ద్వారా గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేయాలన్నారు. లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ సృజనాత్మక నైపుణ్యం, శాస్త్రీయ దృక్పథంతో శాస్త్ర సాంకేతిక, వైద్యరంగాల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ప్రముఖ శాస్త్రవేత్తలు ఎలాంటి టెక్నాలజీ అందుబాటులో లేని రోజుల్లోనే కొత్త కొత్త ఆలోచనలతో రీసెర్చ్ చేసి గొప్ప ఫలితాల ద్వారా ప్రపంచంలోనే దేశ ప్రతిష్టతను అగ్రభాగాన నిలిపారన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాఠశాలల విద్యార్థులు ఆవిష్కరించిన సుమారు 120పైగా ప్రదర్శనల్లో ఉత్తమ ఆవిష్కరణల విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేస్తారని విద్యా శాఖ ఉప సంచాలకులు కేవీఎస్.కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీశైలజారెడ్డి, లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, జిల్లా సైన్స్ అధికారి హుసేన్, విద్యా శాఖాధికారులు వీరస్వామి, విజయరామారావు, సోమశేఖరనాయక్, సూరిబాబు, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీజేపీ గూటికి వైసీపీ నేత రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ పారిశ్రామికవేత్త ఏలూరి రామచంద్రారెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. దేశం కోసం పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్టు ఆయన చెప్పారు. బీజేపీ ఏపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి పార్టీ కండువా కప్పి, రామచంద్రారెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏలూరి రామచంద్రారెడ్డి లాంటి నాయకుడు పార్టీలో చేరడాన్ని ఆహ్వానిస్తున్నట్టు పురంధేశ్వరి చెప్పారు. పార్టీలో కష్టించి పనిచేసే వారికి ఎప్పుడూ తగిన గౌరవం ఉంటుందని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకుంటున్న నిర్ణయాలు వచ్చే 50 ఏళ్లలో దేశాన్ని నెంబర్ వన్ స్థానంలోకి తీసుకెళ్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సీనియర్ రాజకీయనేతగా అయిన ఏలూరి 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. అనంతర కాలంలో వైసీపీలో చేరారు. ఫార్మాసూటికల్స్ రంగంలో కీలకంగా ఉన్న రామచంద్రారెడ్డి గత కొంత కాలంగా వైసీపీ ప్రభుత్వ నిర్ణయాల పట్ల, ప్రకాశం జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పట్ల కలతగా ఉన్నారు.

జగన్‌తోనే విజయవాడ అభివృద్ధి: ఆసిఫ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వైసీపీ ఆధ్వర్యంలోనే విజయవాడ నగరాభివృద్ధి సాధ్యమని ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆసిఫ్ అన్నారు. గడపగడపకు మన ఆసిఫ్ కార్యక్రమంలో భాగంగా 42వ డివిజన్ కార్పొరేటర్ చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో ఆసిఫ్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీగారితో కలిసి 42వ డివిజన్‌లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే విజయవాడ సమగ్రాభివృద్ధి సాధ్యమన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విజయవాడ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. భవానీపురంలని అన్ని ప్రాంతాల్లో చక్కని సీసీ రోడ్లు వేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. రానున్న కాలంలో ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చైతన్యరెడ్డితో పాటుగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు మనోజ్ కొఠారి, బండిపుణ్యశీల, కార్పొరేటర్ ఇర్ఫాన్, చటర్జీ, గుడివాడ రాఘవ సరేంద్ర, శిరం శెట్టి పూర్ణచంద్రరావు, బుల్లా విజయకుమార్, నాయకులు హయాత్, కొత్తపల్లి ఆంజనేయరెడ్డి, గువ్వల శ్రీనివాసరెడ్డి, కాపులపల్లి శ్రీనివాసరెడ్డి, మల్లు కొండారెడ్డి, అజీజ్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ముఠా కార్మికులకు సంక్షేమ చట్టం అమలు చేయాలంటూ కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): రాష్ట్రంలో బజారుకోట్లు, మండీలు, పండ్ల మార్కెట్లు, విజిటేబుల్ మార్కెట్, పూల మార్కెట్, ఐరన్ యాడ్, షాపింగ్ కాంప్లెక్స్, వస్త్రాలత కాంప్లెక్స్ మొదలగుచోట్ల లోడింగ్ అన్ లోడింగ్ నిర్వహించు హమాలి ముఠా జట్లు కళాసి కార్మికులకు కేరళ తరహా హెడ్ లోడ్ యాక్టు సంక్షేమ చట్టం అమలు చేయాలని హమాలి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సిలి వెంకటసుబ్బయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపులో భాగంగా సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావును కలిసి డిమాండ్లతో కూడిన విజ్ఞాపన పత్రము అందచేసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూలీ సాంబశివరావు, వియ్యపు నాగేశ్వర రావు, కెఆర్ ఆంజనేయులు, కొట్టు రమణ, తిరుపతిరావు ఉన్నారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిశా, వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న హెడ్ లోడ్ యాక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలుచేయాలని, అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల ఈ రాష్ట్రంలో 50 లక్షల పైగా ఉన్న హమాలీ కార్మికులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని, ఏ పార్టీ అయితే హమాలీ కార్మికులకు హెడ్ లోడ్ యాక్ట్ అమలు చేస్తారో వారికే హమాలీ కార్మికులు మద్దతు ఇచ్చేందుకు నిర్ణయించుకున్నట్లు ఆయన చెప్పారు. ఈనెల 15న రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వాలని తెలిపారు. ఈనెల 26వ తేదీన అన్ని రాజకీయ పార్టీలను కలిసి తమ తమ మేనిఫెస్టోలో పెట్టాలని కోరుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మేస్త్రులు వెంకటేశ్వర్ రెడ్డి, కొండ, మారుతి రావు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతకు చిహ్నాలు వంటల పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: మహిళలలో సృజనాత్మకతను తెలిపే విధంగా వారి ప్రతిభ గుర్తింపు పొందేందుకు వంటల పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. సోమవారం ఉదయం ఘంటసాల సంగీత కళాశాల ప్రాంగణంలో శ్రీదేవి సాంస్కృతిక సాంఘిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళలకు వంటలు పోటీలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుండి ప్రతిభను రుజువు చేసుకుంటున్నా రని ఆ క్రమంలో సంస్థ అధ్యక్షురాలు శ్రీదేవి వారి ప్రతిభను సమాజానికి తెలి యజేస్తున్నారని అంటూ శ్రీదేవిని, పోటీలో పాల్గొన్న మహిళలను అభినందిం చారు. పోటీలకు దాదాపు 250 మంది పాల్గొని వైవిధ్యమైన రుచికరమైన వంటలను వండి చూపించారు. పర్యవేక్షణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధూపాటి శ్రీదేవి చేయగా పాల్గొన్న ప్రతి మహిళకు సంగ్వి సిల్వర్ ఎంపోరియం వారిచే భగవంతుని నామాలతో కూడిన సిల్వర్ రేకును ప్రదానం చేశారు. సెంట్రల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ధర్మపత్ని, సంగ్వి సిల్వర్ ప్రతినిధి హరీశ్, మరో సిల్వర్ సంస్థ ప్రతినిధి రమేష్, శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త బి రాధిక తదితరులు పోటీలో పాల్గొన్న మహిళల వంటకాలను తిలకించి అందరికీ అభినందనలు తెలిపారు.

వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షునిగా శ్రీనివాస్

విశాలాంధ్ర- కంచికచర్ల: మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో సొసైటీ అధ్యక్షునిగా ఆలోకం శ్రీనివాస్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథులుగా ఎంపీ కేశినేని నాని, స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు, స్థానిక ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఆలోప శ్రీనివాసరావు మాట్లాడుతూ పిఎసిఎస్ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌లకు రుణపడి ఉంటానని అన్నారు. ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ ఆర్.బి.కె.ల్లో విత్తనాల దగ్గర నుంచి పంట విక్రయాల వరకు అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. సీఎం జగనన్న రైతు పక్షపాతి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ముగ్గురం మూడు కళ్ళలాగా ఉంటామని అన్నారు. గొట్టుముక్కల ప్రజలకు, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీలను గొట్టుముక్కల గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మలక్ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత, గుదే అక్కరావు, రామారావు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్షకు పైగా పశువులకు చికిత్స చేసిన ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని ప్రముఖ ఎన్బీఎఫ్సీల్లో ఒకటైన ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్, తమ 6వ పశు వికాస్ డేను నిర్వహించింది. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లోని 460 పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించిన ఈ శిబిరాల్లో, ఒక లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. 6వ పశు వికాస్ దినోత్సవాన్ని పాడి పరిశ్రమలో మహిళలు నేపథ్యంతో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈఎస్జీ ఫ్రేమ్‌వర్క్‌లోని సామాజిక కోణాన్ని ప్రతిబింబిస్తూ, లింగ వైవిధ్యం యొక్క ప్రాముఖ్యతను, సామాజిక ఉద్ధరణలో జోడించటాన్ని నొక్కి చెబుతుంది.

రాజ్యాధికారం కోసం కాపులు ఐక్యం కావాలి: జేఏసీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్ లో ఈనెల 16న కాపు ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసినట్లు కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ తెలిపారు. సోమవారం గాంధీనగర్లలోని ఫిలిం చాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అహ్వాన పోస్టర్‌ను జేఏసీ నాయకులు విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం ఉన్న కాపులు రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారు. రాజ్యాధికారం వైపుగా కాపు సామాజిక వర్గం వెళ్తాంది. కాపు ఐక్యత, రాజ్యాధికారం కోసం అందరూ సహకరించాలని కోరారు. ఒకప్పుడు కింగ్ మేకర్లుగా ఉన్న కాపులు ఇప్పుడు రాజ్యాధికారం కోసం పరుగులు పెడుతున్నారన్నారు. ప్రతినిధుల సమావేశంలో ప్రస్తుత, గత ప్రభుత్వంలో కాపులకు చేసిన కార్యక్రమాలపై చర్చించుకుని ఆయా రాజకీయ పార్టీలకు తెలుపుతామన్నారు.అందుకోసం అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న కాపు నాయకులు,కాపు సామాజీక వర్గంలోని త్రి ఒక్కరిని అహ్వానిస్తున్నామని ఇందులో పాల్గొని తమ అమూల్యమైన సలహాలు,సూచనలు అందజేసి త్వరలో జరగున్న ఎన్నికల్లో తీసుకునే భవిష్యత్తు కార్యచరణ తీసుకుంటామన్నారు. జే ఏ సి సభ్యులు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ మా ఓట్లు ప్రకారం మాకు సీట్లు కావాలి,రాజ్యాధికారం కావాలి, గత ప్రభుత్వంలో ఇప్పటి ప్రభుత్వంలో కాపులకు చేసిన కార్యక్రమాలపై చర్చించుకోవటం, తీర్మానాలు చేసి ఆయా రాజకీయ పార్టీలుకు తెలపాల్సిన భాధ్యత మా జే ఏ సి కి ఉంది అని అన్నారు.కాపు నాయకులందరూ ఆహ్వానితులే, అందరూ పాల్గొనాలి అని అన్నారు. ఈకార్యక్రమంలో కాపు నాయకులు ముత్యాల రామదాసు,వాసురెడ్డి ఏసుదాసు,ఆరేటి ప్రకాష్,తోట రాజీవ్,ఎమ్.సాయి సుధాకర్ నల్లా విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన (లింకు డాక్యుమెంట్ పోయినవి)

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి, డోర్ నెం. 1-43రు కాపురస్తులు కమతం మాణిక్యాలరావు గారి కుమారుడు కమతం దైవ నిరీక్షణ కుమార్‌గారు ది. 10.11. 2023వ తేదీన గొర్రెల్ల వెంకటేశ్వర్లు గారి కుమారుడు గొర్రెల్ల లక్ష్మణరావు మరియు వ్యైరాల వలన విక్రయ దస్తావేజు ద్వారా క్రయం పొంది, దానిని విజయవాడ జాయింటు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో దాక్యుమెంటు నెం. 13953/2023రుగా రిజిస్టరు కాబడిన స్థిరాస్తి విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, డోర్ నెం. 43-5-24, టి.యస్ నెం.17/1, అసెస్మెంటు నెం. 1073060686, ఫ్లాటు నెం.2457 క్రయం పొంది అనుభవిస్తూ యున్నంతలో ఈ ఆస్తికి సంబంధించిన లింకు పార్టీషన్ డాక్యుమెంటు నెం.962/2004రు గల కాపీని బైక్ మీద వెళ్ళుచుండగా సెంటర్‌కు చేరిన తరువాత, అక్కడ లింకు డాక్యుమెంటు కనబడలేదు మరియు అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో పోయినట్లుగా తెలియవచ్చినది. ఒకవేళ ఎవరికైనా దొరికిన యెడల వాటిని ఈ క్రింది చిరునామా ద్వారా లేక స్వయంగా అప్పగించగలరు మరియు అలాగాక వాటిని దుర్వినియోగం చేసిన యెడల నా క్లయింటుకు ఎలాంటి సంబంధం లేదు మరియు ఒకవేళ ఎవరికైనా ఈ ఆస్తిపై అభ్యంతరాలు వున్నయెడల, ఈ తేది లగాయితు 7 రోజులలో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు. ఆ తదుపరి వచ్చు ఫిర్యాదులు నా క్లయింట్‌ను ఏ విధంగాను బైండ్ చేయజాలవని యిందు మూలముగా తెలియపర్చుచున్నాను.

G. SIVA PRASADA RAJU, Advocate
23-5-6, Vandanapuvari Street,
Satyanarayanpuram, Vijayawada - 11

CHANGE OF NAME

1.SUGGALA VENKATESWAR RAO (Old Name)S/o Pullaiah, Resident of D.no.7/37, Muslim Bazar, Sathupalli Road, Vissannapeta-521215, NTR District, A.P. I have changed My Name as SUGGALA NAGA BHASKARA VENKATESWARA RAO (New Name) S/o Pullaiah Hereafter my name is known as SUGGALA NAGA BHASKARA VENKATESWARA RAO (New name)S/o PULLAIAH

ఐడి కార్డ్ పోయినది

చలమలశెట్టి దిలీప్ శాంతిశ్రీహరి S/o. చలమలశెట్టి శేషగిరిరావు అను నేను ది. 12-2-2024 న నా పని నిమిత్తం నేను సింగ్‌నగర్ తోటావారి వీధి నుండి నందమూరి నగర్ మార్గ మధ్యంలో నా పర్సు పోయింది. అందులో రూ. 500/- నగదు మరియు HDFC బ్యాంక్ ఐడి కార్డ్ కూడా ఉన్నది. ఐడి కార్డ్ నెం. 23030109720535 దొరికిన వారు వెంటనే సంప్రదించండి.
✆9949423042

In the court of the Hon`ble district consumer forum -II Krishna at Vijayawada
C.C.No: 183/2023

Between:
N. Mohan Venkata Chalam - Complainant
And
1. Bevara Satya naga priya
2. Jagupilla Venkateswara Rao - Opposite parties

To,
Op-2: Jagupilla Venkateswara Rao, S/o.J.Pothanna, R/o.D.No.43-106/1-55, Sri Venkateswara enclave, 5th floor, P.N.T.Colony, F.C.T.Backside, Andhraprabha colony, Ajith singh nagar, Vijayawada-520015.

పై నెంబరు గల కేసును కంప్లైంటు పై ఇరువురి మీద దాఖలు చేయగా అందునిమిత్తం ఎన్ని పర్యాయములు మీకు కోర్టు ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల కేసు ది.15-03-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కనుక ఆరోజు ఉదయం 10:30 ని॥లకు పై నెంబరు గల కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపవలసినది లేనిచో, మీ పరోక్షమునందు శ్రీ కోర్టు వారు తీర్మానించగలరని యిందుమూలముగా తెలియజేయడమైనది.
(బై ఆర్డర్)

Rampilla. Srinivasa Rao, Advocate, N.V.Street, Kothapeta, Vijayawada-1. Cell:9397811733.

రేడియో కేంద్రంగా కథలు ప్రసారం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): విజయవాడ రేడియో కేంద్రం వారు ప్రముఖ కథా రచయిత, కేంద్ర సాహిత్య అకాడెమి యువ పురస్కార గ్రహీత డా. వేంపల్లె షరీఫ్ రాసిన కథలను ఫిబ్రవరి 14 నుంచి వరుసగా ఎంపిక చేసిన తేదీల్లో ప్రసారం చేయనున్నారని పురస్కార గ్రహీత షరీఫ్ తెలిపారు. ఆయన రాసిన "చారలపిల్లి ఇతర కథలు" పుస్తకం నుంచి కథలను ఎంపిక చేసుకున్నారని, ఇందులో 'దారి తప్పిన కల', 'చారల పిల్లి', 'కోయేటు లెక్క', 'నల్లబండ', 'నీలం రంగు రాయి ఉంగరం', 'షేర్ని' తదితర తొమ్మిది కథలు ఉన్నాయని తెలిపారు. ఎక్కువగా రాయలసీమ యాసలో ఉన్న ఈ కథలను రికార్డు చేసి ఉదయం 7.15 నుంచి 7.45 గంటల మధ్యలో ప్రసారం చేస్తారన్నారు. ఫిబ్రవరి 14, 15, 17, 21, 22, 24, 28, 29 మరియు మార్చి 02 తేదీల్లో కథలు ప్రసారమవుతాయని పేర్కొన్నారు. ఈ మేరకు రచయితకు ఆకాశవాణి డైరెక్టర్ దగ్గరి నుంచి సోమవారం సమాచారం అందిందని, పూర్తిగా మానవీయ కోణం, మత సామరస్యం, ఆధునిక జీవితం వంటి అంశాల ఆధారంగా సాగే కథలు కథాభిమానులను తప్పక ఆకట్టుకుంటాయని రచయిత వేంపల్లె షరీఫ్ చెప్పారు. గతంలోనూ తన కేంద్ర సాహిత్య అకాడెమి యువ పురస్కార కథా సంపుటి "జుమ్మా" కథలు కడప ఆల్ ఇండియా రేడియో నుంచి ప్రసారమైనట్టు రచయిత చెప్పారు. తన కథలను గుర్తించి ఈ అవకాశం ఇచ్చినందుకు విజయవాడ రేడియో కేంద్రం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆసక్తి ఉన్నవాళ్లు సెల్ ఫోన్ లో ఆకాశవాణి యాప్ ని డౌన్ లోడ్ చేసుకోవడం ద్వారా కూడా కథలు వినవచ్చని చెప్పారు.

మార్కెట్‌లో కైనెటిక్ గ్రీన్ ఈ-లూనా

విశాలాంధ్ర - మచిలీపట్నం: భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో అగ్రగామిగా ఉన్న కైనెటిక్ గ్రీన్, ఈ-లూనా, అధునాతన సాంకేతికత, ఫీచర్లతో కూడిన స్టైలిష్, మల్టీ యుటిలిటీ ఎలక్ట్రిక్ టూ-వీలర్ను ప్రవేశపెట్టినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం రోడ్డు రవాణా రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ హనీఫ్ ఖురేషీతో కలిసి ఆవిష్కరించారు. ఈ-లూనా ఆవిష్కరణ సందర్భంగా, నితిన్ గడ్కరీ తన మొదటి వాహనాన్ని గుర్తు చేసుకుంటూ, 'ఈ ప్రత్యేక సందర్భంలో, నేను నా మొదటి వాహనం- లూనా, మా అమ్మ నాకు ఇచ్చిన ప్రతిష్టాత్మకమైన బహుమతిని గుర్తుచేసుకుంటున్నానన్నారు. తన మొదటి వాహనంగా లూనా తన హృదయంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. అనంతరం కైనెటిక్ గ్రీన్ వ్యవస్థాపకుడు సీఈఓ సులజ్జ ఫిరోడియా మోత్వాని మాట్లాడుతూ, 'ఈ-లూనా ఆవిష్కరణ కైనెటిక్ గ్రీన్ గర్వకారణం, ఇది లూనా వారసత్వంపై వ్యామోహంతో కూడిన పునరాగమనాన్ని సూచిస్తుందన్నారు. ఈ-లూనా ప్రవేశం ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగం ఒక విప్లవానికి తక్కువ కాదని, కేవలం వాహనం ప్రారంభించడం కంటే, ఇది ఈ-మొబిలిటీ భవిష్యత్తు కోసం అన్నారు.

అపర్ణ ఫార్మాస్యూటికల్స్ తయారీ యూనిట్‌కు యుఎస్ఎఫ్డీఏ క్లియరెన్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రెడియెంట్స్, అడ్వాన్స్‌డ్ డ్రగ్ ఇంటర్మీడియట్స్ తయారీలో అగ్రగామిగా ఉన్న అపర్ణ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరం వద్ద నున్న తమ తయారీ కేంద్రం యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నుండి వీఏఐ క్లాసిఫికేషన్ అందుకున్నట్లు వెల్లడించింది. ఈ కేంద్రాన్ని యుఎస్ఎఫ్డీఏ గతేడాది సెప్టెంబర్ లో ఆడిట్ చేసింది. నాణ్యత, ప్రపంచ నియంత్రణ అవసరాలకు అనుగుణంగా కార్యకలాపాలను నిర్వహించటంలో అపర్ణ యొక్క తిరుగులేని నిబద్ధతను ఈ విజయం నొక్కి చెబుతుందని అపర్ణ ఫార్మాస్యూటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఇంటి తాళం పగలగొట్టి చోరీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఇంటి తాళంపగలగొట్టి చోరీ జరిగింది. ఈ ఘటన సోమవారం విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. కొత్తపేటకు చెందిన నవీన్ గాంధీ కుమ్మరివారివీధి 5లైన్‌లో కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నారు. ఆయన ఓ బ్యాంక్‌లో అటెండర్‌గా పనిచేస్తున్నారు. తన తల్లి విద్యాధరంలోని నివాసముంటుంది. ఆమెను చూసేందుకు ప్రతి రోజు గాంధీ వెళ్తుంటారు. ఈక్రమంలో ఈనెల 11వతేదీన ఇంటికి తాళం వేసి తల్లికి ఇంటికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటి తాళం పగలగొట్టి ఉండటం చూసి లోపలికి వెళ్లి చూడగా ఇల్లు చిందరవందరగా ఉంది. బీరువాలో ఉండాల్సిన 184గ్రాముల బంగారం అభరణాలు, 2కేజీల వెండీ. రూ.4.30లక్షల నగదు చోరికి గురైంది. దీంతో బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. వెస్ట్ ఏసీపీ మురళీకృష్ణరెడ్డి, సీఐ గణేష్ ఘటన స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. బాధితుల నుంచి వివరాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మానవ విలువలు మంట కలిపేలా....

విశాలాంధ్ర అవనిగడ్డ : పసికందుకు ప్రాణం పోసి నిర్ధాక్షిణంగా మానవ విలు వలు మంట కలిపేలా పారేసిన దారుణ సంఘటన అవనిగడ్డలో చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం అవనిగడ్డ కోడూరు రహదారిలోని 1 వ వార్డు నందు ఉన్న చర్చి వెనుక ఆది వారం రాత్రి అప్పుడే పుట్టిన పసికందును మానవతా విలువలు మంట కలిపేలా గుర్తు తెలియని వ్యక్తులు పడేసి వెల్లడంతో అదే సమయంలో బయట నుండి వచ్చిన పాస్టర్‌కు చిన్నారి ఎడుపులు వినిపించడంతో వెంటనే అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనం తరం మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై అవనిగడ్డ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ప్రస్తుతం పసికందు ఐసిడిఎస్ అధికారుల నేతృత్వంలో మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతుంది.

నేడు నాల్గో విడత ఆసరా పంపిణీ

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: మండలంలో మంగళవారం నాల్గవ విడత ఆసరా కార్యక్రమం ద్వారా చెక్కుల పంపిణీ చేపట్టనున్నామని ఎంపీడీఓ జి.విజయకుమారి తెలిపారు. ఉదయం 10.30గంటలకు స్థానిక మార్కెట్‌యార్డు గోడౌన్ వద్ద జరిగే ఈ కార్యక్రమానికి మహిళలు, మండలంలోని ప్రజాప్రతినిధులు అంతా తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె కోరారు.

15న పరుగు పోటీలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరులోని స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ (ఎస్.ఆర్.జి.ఈ.సి.) రజతోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పురుషులకు 10కే రన్ మరియు మహిళలకు 5కే రన్ పోటీలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. ఈ పోటీలకు వయోభేదం, విద్యార్హత తో నిమిత్తం లేకుండా ఉత్సాహవంతులైన రాష్ట్ర పౌరులందరూ పాల్గొన వచ్చుననీ, కళాశాల ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. ఈ నెల 15 వ తేదీన ఉదయం గం.7.00 లకు పురుషులకు గుడివాడ మార్కెట్ యార్డు నుండి, మహిళలకు అంగలూరు సెంటర్ నుండి ఈ పరుగు పోటీలు ప్రారంభించి గుడ్లవల్లేరు రైల్వే గేట్ సమీపంలో గల సాయిబాబా గుడి వద్ద ముగిస్తారని తెలిపారు.అలాగే మరిన్ని వివరాలకు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివ శంకర్ ను 9959592638 నందు, కో ఆర్డినేటర్ జి. అశోక్ రెడ్డి 9441698556 నందు సంప్రదించాలని కరుణ కుమార్ కోరారు.

డంపింగ్ యార్డ్ రహిత గ్రామంగా చల్లపల్లి దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర - చల్లపల్లి: డంపింగ్ యార్డ్ లేని గ్రామంగా చల్లపల్లి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, రానున్న రోజుల్లో చల్లపల్లి గ్రామం మరో అంబికాపూర్ కావాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఆకాక్షించారు. చల్లపల్లి లోని డంపింగ్ యార్డ్ ఆవరణలో సోమవారం ఘన, ద్రవ వనరుల నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా తొలుత స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్, పద్మావతి దంపతులు, చల్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావుల ఆధ్వర్యంలో ప్రముఖ పర్యావరణవేత్త, రాష్ట్ర సలహాదారు వేలేరు శ్రీనివాసన్ పర్యవేక్షణలో తయారుచేసిన డ్రై వ్యర్థాల ద్వారా 60 రోజుల్లో కంపోస్టుని తయారు చేసే విధానాన్ని స్వచ్ఛ ఆంధ్ర మిషన్ మేనేజింగ్ డైరెక్టర్ గంధం చంద్రుడు ప్రారంభించగా, వ్యర్థాల సేకరణ రిక్షాను కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబు ప్రారంభించారు. వ్యర్థాల కటింగ్ యంత్రాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, డి పి ఓ నాగేశ్వర నాయక్ ప్రారంభించారు. ఇప్పటివరకు నిర్వహించిన డంపింగ్ యార్డును సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి చేతుల మీదుగా మూసివేశారు. అనంతరం డిపిఓ నాగేశ్వర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ గత పదేళ్లుగా నిర్విరామంగా స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ పద్మావతి దంపతులను, చల్లపల్లి పంచాయతీ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పేర్ని

బుడితి రాజశేఖర్

మాదవేంద్రరావులను అభినందించారు. డంపింగ్ యార్డ్ లేని గ్రామంగా చల్లపల్లిని తీర్చేదటానికి పూనుకోవటం చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. ఈ ప్రయత్నం ఫలిస్తే చల్లపల్లి గ్రామం రాష్ట్రానికే ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యర్థాల విభజన ప్రక్రియగ్రామంలోని ప్రతి ఇంటి నుంచి సక్రమంగా జరిగినప్పుడే అది సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు ఆ రకంగా ఆలోచన చేయాలని ప్రజలను కోరారు. అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. పర్యావరణవేత్త వేలూరు శ్రీనివాసన్ పర్యవేక్షణలో చల్లపల్లి పరిశుభ్రత కలిగిన గ్రామంగా రూపొందుతుందన్నారు. ఇప్పటివరకు సభలో సమావేశాలు పెద్దపెద్ద కూడలిలో, బిల్డింగులలో ఏర్పాటు చేసే వారిని కానీ చల్లపల్లిలో స్మశాన వాటికలో డంపింగ్ యార్డ్ పక్కన ఏర్పాటు చేయడమంటే ఇక్కడ పరిసరాలు ఎంత పరిశుభ్రంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఇది చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని పేర్కొన్నారు.. చల్లపల్లి గ్రామం డంపింగ్ యార్డ్ లేని గ్రామంగా దేశానికే ఆదర్శంగా నిలవాలని స్వచ్ఛ ఆంధ్ర మిషన్ మేనేజింగ్ డైరెక్టర్ గంధం చంద్రుడు ఆశ భావం వ్యక్తం చేశారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రజలకు వ్యర్థాల మేనేజ్మెంట్ విషయాలను వివరించి ప్రజలకు అవగాహన కల్పించడంలో వాలంటీర్లు కృషి చేయాలన్నారు. ఒకటికి రెండుసార్లు చెప్పటం వల్ల క్రమంగా మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు ప్రాంతాలు వారీగా ఆయా ప్రాంతాల్లోని ప్రజలను పాల్గొనేలా చేసినప్పుడే స్వచ్ఛ సుందర కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. అందరి సహకారం ఉన్నప్పుడే డంపింగ్ యార్డ్ లేని చల్లపల్లి మిగతా ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. చెత్త, వ్యర్థాలు లేని చల్లపల్లి సుందరంగా రుపొందుతున్నందుకు సంతోషంగా ఉందని స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్, పద్మావతి దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహా దారుడు శ్రీనివాసన్ మాట్లాడుతూ స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు స్వచ్ఛందంగా తెల్లవారుజామునే అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమంలో పాల్గొనటం అభినందనీయమన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో స్వచ్ఛ కార్యక్రమానికి కార్యకర్తలు రావడం చల్లపల్లిలోనే చూస్తున్నానని దేశంలో మరెక్కడ ఎంతమంది పాల్గొనడం లేదని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు, ఎం పి పి కోటా విజయ రాధిక, ఇతర అధికారులు, స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు, సచివాలయాల సిబ్బంది, ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకొని ముందుకు సాగాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తొమ్మండ్రు శేషయ్య అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పురుషుల హ్యాండ్ బాల్ పోటీలు సోమవారం ఆ కళాశాల ఆవరణలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన శేషయ్య మాట్లాడుతూ క్రీడాకారులు అన్ని రంగాల్లోనూ రాణిస్తారన్నారు. గెలుపుఓటమిలకు అతీతంగా విద్యార్థులందరూ పోటీలకు హాజరుకావాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ కేబీఎన్ కళాశాల 58 సంవత్సరాలుగా క్రీడా రంగంలో మంచి గుర్తింపు పొందిన క్రీడాకారులను తయారు చేసిందన్నారు. కార్యక్రమాన్ని కళాశాల క్రీడా విభాగాధిపతి డీ హేమచంద్రరావు నిర్వహించారు. ఈ పోటీలకు యూనివర్సిటీ టీమ్‌ను ఎంపిక చేయటానికి సెలక్షన్ కమిటీ మెంబర్‌గా డాక్టర్ ఎల్‌హెచ్‌ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మైలవరం వ్యాయామధ్యాపకుడు మన్నే స్వామి,, ఎస్ఏఎస్ కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు బాయన రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న క్రీడా పోటీలు

ఈరోజు పోటీ యొక్క ఫలితాలు

మొదట నాకౌట్ పద్ధతిలో పోటీలు జరిగాయి. డీఏఆర్ కళాశాల(నూజివీడు) డాక్టర్ ఎల్ హెచ్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (మైలవరం) మీద 10%--%2 గోల్స్‌తో విజయం సాధించి లీగ్ టోర్నమెంట్‌లోకి ప్రవేశించారు. రెండవ నాకౌంట్లో కేబీఎన్ పీబీ సిద్ధార్థ మీద 26%--%8 స్కోర్‌తో విజయం సాధించి లీగులోకి ప్రవేశించింది. లీగ్ పోటీలలో మొదటగా కెబీఎన్ కళాశాల ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలపై 26%--%6. ఆదిక్యతతో సాధించింది. అలాగే డీఏఆర్ కళాశాల వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (నున్న) మీద 19%--%10. ఆధిక్యతతో విజయం సాధించింది మంగళవారం మిగిలిన లీగ్ పోటీలు నిర్వహించి విజయం సాధించిన వారికి బహుమతులను అందించనున్నారు.

రైతుకు అండగా టీడీపీ: యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం: రైతుల ప్రభుత్వం టీడీపీ అని గన్నవరం ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. సోమవారం వేలేరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమానికి వేలేరు గ్రామ నాయకులు ట్రాక్టర్ ర్యాలీలో స్వాగతం పలికారు. తొలుత గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి రైతులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమం పథకాలు వివరించారు. టీడీపీ ప్రభుత్వం రైతులకు మేలు చేసిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో రైతులను పట్టించికొని నదుడులేదని విమర్శించారు. టిడిపిప్రభుత్వం వచ్చాక రైతులకు మేలు జరుగుతుందన్నారు.బాబు షురిటీ భవిష్యతు గ్యారంటీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొన గ్రామ ప్రజానీకం ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయ కర్త చలమల శెట్టి రమేష్ బాబు, బాపులపాడు మండల టి.డి.పి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రాష్ట్ర టి.డి.పి కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర టి.డి.పి నాయకులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, దొంతు చిన్న, గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయి కళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, జిల్లా టి.డి.పి నాయకులు గుజ్జర్లపూడి బాబురావు, మొవ్వ వెంకటేశ్వరరావు, దండు సుబ్రహ్మణ్య రాజు, వడ్డిల్లి లక్ష్మీ, మందాది రవీంద్ర, మేడేపల్లి. రమ, పరచూరి నరేష్, గండేపూడి నితీష్, మండల టి.డి.పి నాయకులు అట్లూరి శ్రీనివాసరావు, మజ్జిగ నాగరాజు, చలసాని శ్రీనివాసరావు, కాజా సురేష్, ఎ. సీతయ్య, అవిర్నేని భవానీశంకర్, మాళావతుల శ్రీనివాసరావు, మైలవరపు నాగరాజు, ద్రోణవల్లి రామారావు, ద్రోణవల్లి కోటేశ్వరరావు, మొవ్వ వేణు గోపాల్, కొండపల్లి వెంకన్న, మాదాల శ్రీను, కలపాల సూర్యనారాయణ, కలపాల కుమార్, లావేటి వెంకటేశ్వరరావు, సింగవరపు చంద్రమౌళి, సాయిల నాగేశ్వరరావు, చెరుకూరి హరికృష్ణ, మేడికొండ సోంబాబు, బీమవరపు పాండు రంగారావు, లింగం బాబి, పుసులూరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు జగ్గయ్యపేట శాసన సభ్యులు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం, ముచ్చింతల గ్రామం నందు 1 కోటి రూపాయలతో ముచ్చింతల - తాళ్లూరు గ్రామం వరకు బి.టి రోడ్డు ప్రారంభం మరియు అనిగండ్లపాడు గ్రామం నందు 16 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు ప్రారంభం, 13 లక్షల రూపాయలతో అనిగండ్లపాడు పంచాయతీ కార్యాలయం నుండి జగనన్న కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలలో ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ముఖ్యంగా వసతుల కల్పనలో, పల్లెలు పట్టణాలతో పోటీ పడుతున్నాయని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రధాన రహదారులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం చేయలేని అభివృద్ధి కార్యక్రమాలను కూడా మన ప్రభుత్వం చేసిందని వివరించారు. సంక్షేమ కార్యక్రమాల విషయంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి అందించామన్నారు. ప్రజలు గత చంద్రబాబు ప్రభుత్వానికి నేడు జగనన్న ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని గమనించాలన్నారు. మంచి చేసే జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి. మార్కాపూడి. గాంధీ. జడ్పీటీసీ ఊట్ల. నాగమణి.ఊట్ల. నాగేశ్వర రావు.ముచ్చింతాల. సర్పంచ్ జక్కులూరి. రాంబాబు.అనిగండ్ల పాడు.సర్పంచ్ జ్యోతి బ్రాహ్మ%శీ%.మై నింగ్ డైరెక్టర్ బత్తుల. రామారావు. పూసల సంఘం డైరెక్టర్ చేని. కుమారి.ఎస్ సి. సెల్ నాయకులు గుజర్లపూడి.వడ్డీకాసులు.శివా.ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రధానం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్పందనలో వచ్చిన అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రధానమని, ఆదృష్టితో సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నందున ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీనివాసరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ రజనీకుమారి పాల్గొన్నారు.

పది పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వకు జరిగే 10వ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. 10వ తరగతి పరీక్షల నిర్వాహణపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సోమవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు 17,414 మంది బాలురు, 15,593 మంది బాలికలు హాజరు కానున్నారని, 178 మంది చీఫ్ సూపరిన్‌టెన్‌డెంట్లు, డిపార్టుమెంట్ అధికారులు, 1,475 మంది ఇన్విజిలేటర్లును నియమించినట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30గంటలు నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులను ఉదయం 8.45 నమిషాలకు కేంద్రాల్లోకి అనుమతిస్తారని, ఆలస్యంగా వచ్చిన వారిని అనుమదించేది లేదని స్పష్టం చేశారు. 176 పరీక్షా కేంద్రాలను ముందుగానే తనిఖీ చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులతో వైద్యారోగ్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిదిలో ఎలాంటి జిరాక్స్ కేంద్రాలు తెరవకుండా చూడాలని, పరీక్షల సమయంలో విద్యుత్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎస్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మచిలీపట్నం, విశాలాంధ్ర బ్యూరో కృష్ణాజిల్లా: ప్రజల నుండి అందే స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్వో కె.చంద్రశేఖర రావు, జడ్పీ సీఈవో వి జ్యోతిబసు లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రజల విజ్ఞప్తులను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను నిర్ణీత గడువు మీరకుండా సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం 116 అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్వరలో లోక్ సభ, శాసనసభకు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా అందరూ అప్రమత్తంగా ఉండాలని, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, సర్క్యులర్లు క్షుణ్ణంగా, శ్రద్ధగా చదువుకుని అవగాహన చేసుకోవాలని, వారికి అప్పగించిన బాధ్యతలను సజావుగా నిర్వహించాలన్నారు. డి ఆర్ డి ఎ పీడీ పి ఎస్ ఆర్ ప్రసాద్, డి.ఎస్.ఓ పార్వతి, ఐ సి డిఎస్ పి డి సువర్ణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మత్స్యశాఖ జేడీ చంద్రశేఖర్, సర్వే భూ రికార్డుల ఏడి వెంకటేశ్వరరావు, జిల్లా దేవదాయ అధికారి శాంతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో క్రైస్తవులు బీఎస్పీకి మద్దుతు పలకాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాబోయే ఎన్ని కల్లో రాష్ట్రంలో బిఎస్‌పి పార్టీకి మద్దతు ఇవ్వాలి క్రిష్టియన్ కో-ఆర్డినేషన్ కౌన్సిల్ ఒక స్పష్టమైన అభిప్రాయాన్ని క్రైస్తవ సమాజం ముందు ఉంచుతుందని క్రిష్టియన్ కో - ఆర్డినేషన్ కౌన్సిల్ అధ్యక్షులు కె.కమలాకర్ రావు తెలి పారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిష్టియన్, ముస్లిం మైనారిటీలపై హిందూత్వ పేరుతో ఘర్షణలు సృష్టించి హిందువుల ఓట్లతో అధికారానికి రావాలనే విధానాన్ని బిజెపి పార్టీ పాటిస్తున్నదన్నారు. మోదీ ప్రభుత్వం మైనారిటీ మతాల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుదన్నారు. దేశంలో క్రిష్టియన్లపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టడంలేదన్నారు. ప్రధానంగా మణిపూర్‌లో క్రైస్తవులపై జరిగిన మారణకాండకు బిజెపి పూర్తి భాధ్యత వహించాలన్నారు. క్రైస్తవులకు రక్షణ అనేది ఆ ప్రభుత్వంలో ఉండదని అభిప్రాయపడుతున్నామన్నారు. అలాగే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కేంద్రంలోని బిజెపికి అన్ని విధాలుగా మద్దతుగా నిలబడుతుందన్నారు. మైనారిటీల వ్యతిరేక చర్యలను ఖండించకుండా మౌనంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని క్రిష్టియన్ సంస్థలు నడుపుతున్న ఎయిడెడ్ పాఠశాలలు,కళాశాలలను,వైసిపి ప్రభుత్వం మూసి వేయించిందన్నారు.రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉన్నా కూడా కేంద్రంలోని బిజెపినే రాష్ట్రాన్ని నడుపుతుందన్నారు.మరోపక్క టిడిపి,జనసేన పార్టీలు రెండు కూడా మతతత్వ బిజెపితో కలసి ఎన్నికలలో పోటీ చేస్తున్నాయి.ఈ రెండు పార్టీలకు మద్దతు నిచ్చినా బిజెపి కి మద్దతు ఇచ్చినట్లే అవుతుందన్నారు.ఇక కాంగ్రెస్ హిందూత్వ రాజకీయాల పట్ల మెతక వైఖరి అవలంబిస్తున్నది. అందుకే దేశంలో బిజెపి అధికారానికి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రైస్తవులకు ఇప్పటి వరకూ చేసింది ఏమిలేదు. భవిష్యత్తులో కూడా చేసేదేమి లేదన్నారు. దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు ఇవ్వకుండా. హిందూత్వ అనుకూల స్వభావాన్ని చాటుకుంటుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో దేశంలో మూడవ అతి పెద్ద జాతీయపార్టీగా ఉన్న బహుజన్ సమాజ్ పార్టీ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానంతో రాజ్యాంగాన్ని పరిరక్షించగల ఏకైక పార్టీ అన్నారు. బహుజనులలో భాగమైన మైనారిటీల అభివృద్ధే ధ్యేయంగా ఏర్పడిందని,మైనారిటీలకు రక్షణనిచ్చి దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన పార్టీ కనుక రాష్ట్రంలో క్రైస్తవులంతా రాబోయే ఎన్నికలలో బిఎస్‌పి కి మద్దతు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డి.డానియల్,ఎమ్.నాథన్,జె. సత్య ధర్మరాజు,తదితరులు పాల్గొన్నారు.

కామినేని ద్వారా ప్రభావితం అయ్యాను..

విశాలాంధ్ర-విజయవాడ: ప్రముఖ వైద్యులు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య ద్వారా తాను చాలా అంశాల్లో ప్రభావితం అయ్యానని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. పట్టాభిరామయ్య 50సంవత్సరాల వృత్తి విరామ అభినందన సత్కార సభ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమణ, లోక్ సత్తా పార్టీ అధినేత జయప్రకాశ్ నారాయణ, మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు, వివిధ రంగాలకు చెందిన పలువురు వైద్యులు, పారిశ్రామిక వేత్తలు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ.. పట్టాభిరామయ్య ఎంతోమంది పేదలకు వైద్య సేవలు అందించారని తెలిపారు. వైద్య వృత్తిని ధనార్జనగా చూడకుండా సేవా మార్గంలో నడిచారన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలతో జీవితం నడిపారని తెలిపారు. సమాజం, రాజకీయ పరమైనా అంశాల్లో మా ఇద్దరికీ వైరుధ్యం ఉండేదన్నారు. అయినా తమ అభిప్రాయాలను ఎప్పుడూ గౌరవించే వారని తెలిపారు. ఆయనతో మాట్లాడుతుంటే ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. స్థిత ప్రజ్ఞతకు ఆయన నిజంగా నిదర్శనమని చెప్పారు. తాను ఈ స్థాయికి చేరుకోవడంలో పట్టాభిరామయ్య పాత్ర కూడా ఉందన్నారు. విలువలు కలిగిన రాజకీయాలు చేయాలని లోక్ సత్తాలో చేరారని తెలిపారు. ఆయనకున్న పలుకుబడికి ఏ పార్టీ అయినా పదవులు ఇచ్చేదని అన్నారు. సామాన్యులు, సమాజం కోసమే పట్టాభి రామయ్య ఆలోచించారని ఎన్వీ రమణ పేర్కొన్నారు.

తాగునీటి కోరత నివారించండి

విశాలాంధ్ర - గుడివాడ : వేసవి రాకముందే పట్టణంలో ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడు తున్నారని వెంటనే త్రాగునీటి సమ స్యను పరిష్కరించాలని సామాజికవేత్త మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావుకు విన్నతి పత్రాన్ని అందజేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావుకు సామాజికవేత్త పట్టణంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని విన్నతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆర్.కె మాట్లాడుతూ వేసవికాలం రాకముందే పట్టణంలో ప్రజలు మంచినీరు కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగనన్న కాలనీలో చెత్త చెదారం పేరుకుపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వెంటనే డంపింగ్ బాక్సులు ఏర్పాటు చేసి ప్రజల కష్టాలు తీర్చాలని, రాత్రి సమయంలో విద్యుత్ లైట్లు లేక కాలనీలోకి రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని, వీధిలైట్లును కూడా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని కోరారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు వెంటనే స్పందించి, త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె వారియర్స్ చరణ్, శివ, శ్యామ్‌బాబు. తదితరులు, పాల్గొన్నారు.

మెన్ ఆఫ్ ప్లాటినమ్ తాజా కలెక్షన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ: మెన్ ఆఫ్ ప్లాటినం నుండి వచ్చిన తాజా కలెక్షన్, పురుషుల ఆభరణాలలో ప్రపంచ పోకడల నుండి ప్రేరణ పొందిన నెక్‌వేర్, రిస్ట్‌వేర్, ఉంగరాల్లో వివిధ రకాల ఆభరణాలను అందిస్తుంది. 95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినం నుండి ఈ ఆభరణాలు రూపొందించబడినవి. ప్రతి డిజైన్‌ను వివిధ రకాల దుస్తులతో జత చేయవచ్చు. రంగుల రత్నాలతో ఉంగరాలతో పాటు, మెన్ ఆఫ్ ప్లాటినం యొక్క తాజా శ్రేణి ప్రత్యేకమైన డిజైన్ ట్రెండ్‌లను కలిగి ఉన్న ఇతర ఆభరణాలను కూడా అందిస్తుంది. అవి ప్లాటినమ్‌ను రోజ్ గోల్డ్ స్వరాలతో మిళితం చేసే రెండు టోన్‌ల బ్రాస్‌లెట్‌లు వంటివి అందిస్తుంది. ఈ ఆభరణాలు అప్రయత్నంగా పగలు నుండి రాత్రికి మారుస్తూ, స్టైలింగ్‌కి సరికొత్త కోణాన్ని జోడిస్తాయి.

పెరుగుతున్న టీడీపీలో చేరికలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలో గుడివాడ టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము సమక్షంలో వైసీపీ నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వేమవరానికి చెందిన వార్డు సభ్యుడు నారగాని శ్రీను, వేమవరం వైసిపి నాయకులు వంకా గౌరి శంకర్, తమ్మిశెట్టి సత్యనారాయణ, వేముల దుర్గారావు, కాటే చంద్రావు, మన్యం నాగబాబు సహా పలువురు వైసీపీ నేతలకు పార్టీ కండువాలు కప్పి , టిడిపిలోకి వెనిగండ్ల రాము ఆహ్వానించారు. ఈ పార్టీ చేరికలపై రాము మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయకత్వంలో పని చెయ్యాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ వైకాపా అరాచక పాలనను ఆ పార్టీ కార్యకర్తలే అసహ్యించుకుంటున్నారని ఏద్దేవ చేశారు. గుడివాడ నియోజకవర్గంలో భవిష్యత్తులో టీడీపీలో మరిన్ని చేరికలు ఉంటాయని మా అందరి అంతిమ లక్ష్యం ప్రజలకు మేలు చేయ్యడం,గుడివాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్ళడమే అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సాయన పుష్పవతి,గుడ్లవల్లేరు టిడిపి అధ్యక్షుడు కోసరాజు బాపయ్య చౌదరి, పార్టీ నాయకులు వల్లభనేని బాబురావు, జంగం మోహన్రావు, అడుసుమిల్లి చిట్టిబాబు,ఈడే కృష్ణారావు,తూము పద్మజ,గ్రామ టీడీపీ అధ్యక్షుడు మన్యం పద్మావతి ,మన్యం వీర నాగేంద్రరావు,అబ్దుల్ అమిన్, సత్తార్, వల్ల అంకాలరావు,పామర్తి కొండబాబు,చోడగూరి సల్మాన్ రాజ్,గొర్రెపూడి శ్రీను,అయినంపూడి సత్యం, కాగిత నరేంద్ర,మన్యం సత్యనారాయణ,మన్యం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పేద వర్గాల సంక్షేమమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర, కూచిపూడి: పేదల సంక్షేమమే జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలం పెదసనగల్లు గ్రామ శివారు ముత్రాసుపాలెం(పెడసనగంటి పాలెం) లో సోమవారం రాత్రి అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందరికీ వివరిస్తూ వారి సమస్యలను సేకరించారు.గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను 99 శాతంఅమలుపరిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ సమయంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను అందిస్తూ నవరత్నాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కైతేపల్లి అన్నామణి, ఎంపీపీ. కొండేటి ఇందిర, జడ్పీటీసీ రాజులపాటి పార్వతి, పంచాయతీరాజ్ ఏ .ఈ .బి రామారావు,హౌసింగ్ ఏఈ భాస్కరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఈ కె ఎస్ ఆర్ కె ప్రసాద్, వివిధ శాఖల మండల, గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన నాయీ బ్రాహ్మణులు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు గ్రామంలో ని పోలీస్ స్టేషన్.ఎస్ ఐ.పి. రాంబాబును నాయి బ్రాహ్మణ సంఘస్తులు మర్యాదపూర్వకంగాసోమవారం కలిసినారు. ఈ కార్యక్రమంలోశ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నాయి బ్రాహ్మణసంఘం అధ్యక్షుడు కొలిపాక బ్రహ్మం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ నెంబరు కొలిపాక రాము.జేఏసీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు సంఘ సెక్రెటరీ కోలిపాక వెంకట్రావు ఉపాధ్యక్షులు ఉప్పు నరసింహారావు కొలిపాక నాగేశ్వరరావు ఏలూరి నాగబాబు. తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉపాధి హామీ పనుల తనిఖీ వేదిక

విశాలాంధ్ర- గుడ్లవల్లేరు: మండలంలోని గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పథక పనులపై గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 14న ఉదయం 10గంటలకు ప్రజావేదిక నిర్వహించనున్నామని ఎంపిడిఓ డి. శ్రీనివాస్ తెలిపారు. 2022-23 సం.లో గుడ్లవల్లేరు మండలంలో నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి ఆయా గ్రామాల్లో జనవరి 22 నుండి ఫిబ్రవరి 7వరకు సామాజిక తనిఖీ నిర్వహించి నివేదికలు సిద్ధం చేసారన్నారు. సదరు తనిఖీ నివేదికలను పరిశీలించే ప్రజావేదికకు జిల్లా పరిషత్ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, ఉపాధిహామీ మేట్లు, కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ కోరారు.